క్లుప్తంగా

నేడు అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



దామెర : మండల కేంద్రంలో నేడు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు తల పెట్టిన డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, రైతు బంధు మండల కోఆర్డినేటర్ బిల్లా రమణారెడ్డి కోరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అంబేడ్కర్ అభిమానులు, దళిత సంఘాల సభ్యులు పాల్గొనాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ కాగితాల శంకర్, పార్టీ మండల అధ్యక్షుడు గండు రాము, దళితబంధు చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు జన్ను మల్లయ్య, హింగె బాబురావు, పున్నం సంపత్, తుత్తురు శ్రీనివాస్ అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హుండీ నుంచి నగదు చోరీ



ఐనవోలు : మండలంలోని పంథిని గ్రామంలోని శివాలయంలోని హుండీలోని నగదు చోరీకి గురైంది. ఈ మేరకు పూజారి దెబ్బెట రామకృష్ణ ఆచార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీని పగులగొట్టి అందులోని సుమారు రూ.4 వేలు చోరీ చేశారు. ఎస్సై గుగులోతు వెంకన్న డాగ్ స్క్వాడ్‌తో ఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

చికిత్స పొందుతున్న వివాహిత మృతి

ఎల్కతుర్తి : గడ్డి మందు ఆత్మహత్యకు యత్నించిన మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన మోకిడి రత్న (48) గురువారం మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రత్న భర్త 20 ఏళ్ల క్రితం మృతి చెందాడు. ఇద్దరు కొడుకులను ఆమె కష్టపడి చదివించింది. ఇద్దరికీ ప్రభుత్వ ఉద్యోగం రాలేదన్న వేదనతో తీవ్ర మనస్తాపానికి గురై ఈనెల 9న ఇంట్లో ఆత్మహత్యకు యత్నించింది. ఆమెను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పగా పరిస్థితి విషమించి గురువారం మృతి చెందింది. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పరామర్శ



నడికూడ : మండలంలోని నర్సక్కపల్లె గ్రామానికి చెందిన తూర్పాటి సమ్మక్క, మండల కేంద్రానికి చెందిన తాళ్ల నర్సయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను తెలంగాణ రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు గురువారం పరామర్శించారు. అనంతరం ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌రావు, రాజు,పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

కరీమాబాద్: నక్కలపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే రమేష్ గురువారం శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదురు అరుణ, నాయకులు విక్టర్, ఉదయ్‌కిరణ్, మల్లయ్య, నర్సింగరావు, సాంబయ్య, కిరణ్, గోవర్ధన్, మధు, యాకుబ్, షణ్ముఖరెడ్డి, సారయ్య, సారంగం, వెంకటేష్, జయశంకర్, జగపతి, అశోక్, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ లోకోషెడ్‌లో రక్తదానం

కాజీపేట రూరల్: డీజిల్ లోకోషెడ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని రైల్వే డీజిల్ లోకోషెడ్‌లో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఎంఈ సందీప్‌కుమార్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేసిన రైల్వే కార్మికులను అభినందించారు. ఈమేరకు 60 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అనంతరం, రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆశ, డాక్టర్ కల్పన, డీఎంఈ హనుమానాయక్, ఏడీఎంఈలు భానుప్రసాద్, నాగరాజశేఖర్, ఎల్ఎఫ్ రాజశేఖర్, ఐఎఫ్ రమేష్‌కుమార్, మజ్దూర్ యూనియన్ బ్రాంచి నాయకులు వేదప్రకాష్, భిక్షపతి, ఎస్‌కె.జానీ, జి.రాజేశ్వర్‌రావు, ఇనిస్టిట్యూట్ సెక్రటరీ భీష్మదేవ్, యూత్ సభ్యులు రవికిరణ్, శివప్రసాద్, నరేష్, శ్రీనివాస్, తిరుపతి, సుష్మిత, విజయ పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తిప్రదాత

పరకాల : డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌ను స్ఫూర్తి ప్రదాతగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ అభివర్ణించారు. పట్టణంలోని ఆ కళాశాలలో అంబేడ్కర్ జయంతి ముందస్తు వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ సంతోష్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడారు. పేద కుటుంబంలో జన్మించిన అంబేడ్కర్ ప్రపంచంలోని అన్ని దేశాలూ గౌరవించేలా జీవించారని చెప్పారు. దేశంలోని అన్ని మతాల, కులాల ప్రజలూ బాగుపడేలా రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. సమాజంలోని ప్రతిఒక్కరూ అంబేడ్కర్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ నవీన్, అధ్యాపకులు డాక్టర్ మాదారపు రవికుమార్, అశోక్ మోరె, ఓదెలు, సుస్మిత, ఇందిర, రాజయ్య, కుమారస్వామి, కిరణ్, సుభాషిణి, స్వప్న, సంజయ్, రాజు, రఫీ తదితరులు పాల్గొన్నారు.



పరకాల : పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ సంతోష్

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

పట్టణంలోని కోర్టు ఆవరణలో అంబేడ్కర్ చిత్రపటానికి జూనియర్ సివిల్ జడ్జి శాలినీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.చంద్రమౌళి, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నరేష్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ శంకర్, న్యాయవాదులు రాజమౌళి, శ్రీనివాస్, స్వామి, పరమేశ్వర్, రమేష్, సంతోష్, సాయికిరణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలులో..

ఐనవోలు : మండలంలోని ఉడుతగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి ప్రధానోపాధ్యాయుడు లింగారావు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అంబేడ్కర్ జీవిత్ర చరిత్రను, ఆయన చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఉమాదేవి, వార్డు సభ్యురాలు చిదురాల మమత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్సే ప్రత్యామ్నాయం

- ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఎల్కతుర్తి : దేశంలో బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రత్యామ్నాయని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని కోతులనడుమ గ్రామంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులకు సూచించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చూకూర్చిన లబ్ధి వివరాలు వెల్లడించారు. స్వరాష్ట్రాన్ని ఉద్యమాల ద్వారా సాధించుకున్న ఘనత కలిగిన పార్టీగా ప్రజలకు వివరించాలని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా పేదలను ఆదుకునేలా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లాంటి అనేక పథకాలు ఎవరూ అడగకపోయినా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే ఆదర్శనంగా నిలిచేలా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. బంగారు తెలంగాణ సాధన దిశగా సీఎం కేసీఆర్ అవిశ్రాంతంగా పాటు పడుతూనే దేశవ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారం, సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పార్టీని అన్ని రాష్ట్రాల్లోనూ విస్తరిస్తున్నారని వివరించారు. ఈ క్రమంలో రానున్న అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకునేలా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, రైల్వే బోర్డ్ సభ్యుడు ఎల్తూరి స్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, నాయకులు తంగెడ మహేందర్, పోరెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే బీసీల అభ్యున్నతి

- సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్యామ్

శాయంపేట : ఐక్యంగా ఉండడం ద్వారానే బీసీల అభ్యున్నతి సాధ్యమవుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సదానందం అధ్యక్షతన గురువారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి శ్యామ్ యాదవ్ హాజరై మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే ఉన్నారని తెలిపారు. వెలమ కులస్తులు 0.5, రెడ్డి కులస్తులు 5, ఇతర అగ్రవర్ణాలు 4.5 శాతంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్ర జనాభాలో సుమారు 50 శాతానికి పైగా బీసీలున్నా విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, తదితర అన్ని రంగాల్లోనూ తీవ్ర వెనుకబాటుకు గురౌతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. బీసీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తినే ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆకాంక్షించారు. సమావేశంలో నాయకులు దుబాసి కృష్ణమూర్తి, కొమ్ముల పరమేశ్వర్, అంకేశ్వరపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బుట్టి శ్యామ్ యాదవ్

బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

- నిరుద్యోగ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ

ఆత్మకూరు : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి హెచ్చరించారు. రేపు (శనివారం) హనుమకొండలో నిర్వహించనున్న 'నిరుద్యోగ మార్చ్' కార్యక్రమ వాల్‌పోస్టర్లను మండల కేంద్రంలో పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2014 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వకుండా మోసం చేస్తోందని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీకి పాల్పడి యువతను తీవ్ర మానసిక వేదనకు గురి చేసిందని ధ్వజమెత్తారు. పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీని కూడా అరికట్టలేకపోతోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, వరంగల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, నాయకులు బయ్య పైడి, రేమిడి మల్లారెడ్డి, గోపాల్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పరకాల : స్థానిక బీజేపీ కార్యాలయంలో నిరుద్యోగ మార్చ్ కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మార్త భిక్షపతి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం ప్రభారి దేవునూరి మేఘనాథ్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, సర్వాపూర్ ఉపసర్పంచ్ దండు సురేష్, ఉపాధ్యక్షులు సంగా పురుషోత్తం, నాయకులు నాగెల్లి రంజిత్, ముత్యాల దేవేందర్, పైండ్ల రంజిత్, మెంతుల సురేష్, అల్లె నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు : వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి, తదితరులు



పరకాలలో..

'చీమలపాడు' బాధితులను ఆదుకోవాలి

ఆత్మకూరు : ఖమ్మం జిల్లా చీమలపాడులో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పేలుడు చోటు చేసుకుని మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.50 లక్షలు, క్షతగాత్రులకు రూ.10 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ బీఆర్ఎస్‌ను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ ఫ్రంట్ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. ఆత్మీయ సమ్మేళనం వద్ద సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని మండిపడ్డారు. ప్రమాదానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జింక అశోక్, ఎమ్మార్పీఎస్ నాయకుడు మాదాసి శ్రీనివాస్, డీబీఎఫ్ నాయకులు శంకరయ్య, మాదాసి సుధాకర్, ప్రవీణ్, ఎలీషా, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సురేష్

పాటల సీడీ ఆవిష్కరణ

హన్మకొండ భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని హనుమకొండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లికొండ వీరేందర్ రచన, నిర్మాణ సారథ్యంలో రూపొందించిన అంబేడ్కర్ పాటల సీడీని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్‌తో కలిసి సీడీని కేటీఆర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ గ్యాదరి బాలమల్లు, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ వాసుదేవ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు పవన్ గౌడ్, సింగర్ అండ్ మ్యూజిక్ డైరెక్టర్ పూర్ణచందర్ పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేయొద్దు

కాజీపేట రూరల్: వరంగల్ గ్రూప్ హెడ్‌క్వార్టర్ ఎన్‌సీసీ పరిధిలోని వరంగల్, ఖమ్మం ఎన్‌సీసీ యూనిట్లలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో లో చదువుతున్న ఎన్‌సీసీ విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ ఏబీ.దుబే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎన్‌సీసీలో ప్రవేశం పొందిన కేడెట్ల నుంచి నిబంధనల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని పేర్కొన్నారు.

దాస్యంను విమర్శిస్తే సహించం

హన్మకొండ: నిత్యం జనం మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు హెచ్చరించారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విమర్శలు, ఆరోపణలపై ప్రజాకోర్టులో తేల్చుకునేందుకు రావాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డికి సవాల్ విసిరారు. సమావేశంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చెన్నం మధు, సోదా కిరణ్, మామిళ్ల రాజు, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, మాడిశెట్టి విద్యాసాగర్, నాయకులు పులి రజనీకాంత్, చీకటి ఆనంద్, కిషన్ సతీష్ పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

వరంగల్ చౌరస్తా: గోవిందరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా హుండీని గురువారం లెక్కించారు. గతేడాది రూ.1,00,519 రాగా ఈ ఏడాది రూ.1,73,565 ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ, ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సంజీవ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి వై.రత్నాకర్ రెడ్డి, క్లర్క్ గోపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి జాతీయ మహాసభలు

- ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు

కమలాపూర్ : ఈనెల 17 నుంచి రెండ్రోజులపాటు మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలతో తిరుపతిలో జాతీయ మహాసభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు తెలిపారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో వచ్చాక వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని బీజేపీ హామీ ఇచ్చి గద్దె నెక్కి తదనంతరం విస్మరించిందని విమర్శించారు. తొమ్మిదేళ్లు గడచినా పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించకుండా మోసపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రానున్న అన్ని ఎన్నికల్లో బీజేపీకి ఎస్సీలు గుణపాఠం చెప్పాలన్నారు. ఈనెల 17, 18 తేదీల్లో తలపెట్టిన జాతీయ మహాసభకు జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల నుంచి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ శనిగరపు రవీందర్, సీనియర్ జిల్లా నాయకుడు చిలువేరు సంపత్, ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ అంకిళ్ల రాజు, ఎమ్మెస్పీ నాయకులు నద్దునూరి ప్రసాద్, ఇసంపెల్లి స్వామి, అంబటి భూమయ్య, రాజేందర్, జీవన్, కుమారస్వామి, నరేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంద రాజు

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

పరకాల : రంజాన్ పండుగను హిందూ ముస్లిముల మతసామరస్యానికి ప్రతీకగా మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ అభివర్ణించారు. పట్టణంలోని జామా మసీదులో గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తొలుత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సంపత్‌కుమార్ మాట్లాడారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మసీదు ఇమామ్ సయ్యద్ ఆసిసుద్దీన్, హాజీ మసూద్‌అలీ, ఇషాక్ అలీ, యాకుబ్ షరీఫ్, బాబా, సాదిక్‌అలీ, పాషా, షబ్బీర్‌అలీ, హమీద్, నయీంపాషా, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రార్థన చేస్తున్న ముస్లింలు

సీపీఆర్‌పై అవగాహన అవసరం

ఆత్మకూరు : సమాజంలోని ప్రతిఒక్కరికీ కార్డియోపల్మనరీ రిసాసిటేషన్ (సీపీఆర్)పై అవగాహన అవసరమని ఏసీపీ శివరామయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పోలీస్, ఐసీడీఎస్, ఐకేపీ, పంచాయతీ రాజ్ సిబ్బందికి గురువారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్ అయిన వారి ప్రాణాలను సీపీఆర్ చేయడం ద్వారా కాపాడవచ్చని తెలిపారు. డాక్టర్ మంజుల మాట్లాడుతూ సీపీఆర్ విధానాన్ని వివరించారు. ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. గుండె అకస్మాత్తుగా ఆగిపోయినప్పుడు రక్తప్రసరణ నిలిచిపోయి మెదడు కూడా దెబ్బతింటుందని, నిమిషాల వ్యవధిలోనే మరణం సంభవించే అవకాశం ఉందని చెప్పారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్‌ను సకాలంలో గమనించి సీపీఆర్ చేస్తే ప్రాణాపాయం నుంచి బాధితులను తప్పించవచ్చని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ స్పందన, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై ప్రసాద్, ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి, సూపర్‌వైజర్ నర్మద తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మంజుల

బుద్ధభవన్ పునర్నిర్మాణంలో భాగస్వామినవుతా

హన్మకొండ చౌరస్తా: త్వరలో అధునాతన హంగులతో నిర్మించనున్న ఉద్యమాల పురిటిగడ్డ బుద్ధభవన్ పునర్‌నిర్మాణంలో భాగస్వామినవుతానని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ 5వ డివిజన్ కుమార్‌పల్లిలోని బుద్ధభవన్‌లో గురువారం ఆనాటి భవన నిర్మాణ శ్రామిక కుటుంబ సభ్యుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలను సన్మానించారు. బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్, కార్పొరేటర్లు చెన్నం మధు, వేముల శ్రీనివాస్, బొంగు అశోక్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బీఆర్.అంబేడ్కర్, విశ్లేషకులు డాక్టర్ రాజ్‌సిద్ధార్థ్, లెనిన్, కార్యదర్శి వంగల సుదర్శన్, కోశాధికారి పీసరి లక్ష్మణ్ పాల్గొన్నారు.



శ్రామిక కుటుంబాలతో చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్

నిర్వాసితులకు ఇళ్లు ఇస్తాం

ఖిలా వరంగల్: భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తానని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈమేరకు హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధర్మారెడ్డిని వరంగల్ 17వ డివిజన్ దూపకుంటకు చెందిన భూ నిర్వాసితులైన ఓరుగల్లు ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఈసంపల్లి సంజీవ, అప్ప రవి, తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతిని తీసుకొచ్చేందుకు కుట్ర

హసన్‌పర్తి : డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకొచ్చేందుకు పెద్దఎత్తున కుట్ర జరుగుతోందని సీఐటీయూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తేలూరి ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. సామాజిక వారోత్సవాల్లో భాగంగా '10కే వాక్ ఫర్ సోషల్ జస్టిస్' నినాదంతో గురువారం పాదయాత్ర నిర్వహించారు. 56వ డివిజన్ గోపాలపురం వద్ద ప్రారంభమైన పాదయాత్ర.. కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఉప్పలయ్య, రాగుల రమేష్ మాట్లాడారు. డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. ఈక్రమంలో రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రజలు సామాజిక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్‌రెడ్డి, బొట్ల చక్రపాణి, సారంగపాణి, మెట్టు రవి, పుల్లా అశోక్, బొల్లారం సంపత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రగా వస్తున్న నాయకులు, కార్యకర్తలు

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నయీంనగర్ : పాత ఫింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీజీఓ, టీఎన్‌జీఓ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు నక్కలగుట్ట ఆర్అండ్‌బీ కార్యాలయంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 16న ఉదయం వరంగల్ ఎంజీఎం కూడలి నుంచి ఏకశిల పార్కు వరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ ఉంటుందని చెప్పారు. అనంతరం కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొండ శ్రీనివాస్, అఫ్జల్, శేషగిరి, రాజమౌళి, శ్రీనివాస్, భిక్షపతి, రఘుపతి, రవి, రాజు, రాజేష్, ఓంసింగ్, ముత్యాలరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సన్నాహక సమావేశానికి హాజరైన నాయకులు

విద్యార్థి దశ నుంచే ఎదగాలి

విద్యారణ్యపురి: అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థి దశనుంచే ఉన్నతంగా ఎదగాలని హనుమకొండ నక్కలగుట్టలోని వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాక వెంకటేశ్వర్లు సూచించారు. ఈమేరకు పాఠశాలలో అంబేడ్కర్ జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, షబానా, నవీన్, నాగేశ్వర్, ప్రశాంత్, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు